# విద్యార్థిని ఉత్తమ ప్రతిభ

మధిర టౌన్ ఆగస్టు 23 (ప్రభ న్యూస్) : మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న కోలా పుల్లమ్మ సీపీజీఈటీ పోటీ పరీక్షల్లో అర్థశాస్త్రసబ్జెక్టులో 66వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ విద్యార్థిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది బీఏ తృతీయ సంవత్సరం పూర్తి చేసింది. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అర్థశాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయిలో 66వ ర్యాంకు సాధించింది. అదేవిధంగా ఇటీవల ప్రకటించిన కళాశాల ఫలితాల్లో 8.32 స్కోర్ తో బీఏ గ్రూప్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం పుల్లమ్మను సన్మానించారు. అర్థశాస్త్రవిభాగం నుంచి పుల్లమ్మకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. విద్యార్థినిని భినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శా వైస్ ప్రిన్సిపల్ కే రవి, అర్థశాస్త్ర అధ్యాపకురాలు జి అరుణ, తెలుగు అధ్యాపకురాలు శీలం ఇందిర, సుజాత, వీరన్న, అప్రోజ్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



పుల్లమ్మను అభినందిస్తున్న అధ్యాపకులు

# విద్యార్థుల ఉత్తమ ప్రతిభ..

**మధిర:** మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న కోలా పుల్లమ్మ సీపీజీఈటీ పోటీ పరీక్షల్లో అర్థశాస్త్రం సబ్జెక్టులో 66వ ర్యాంకు సాధించి ఉత్తమ ప్రతిభను చాటుకుంది. ఈ విద్యార్థిని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ఏడాది బీఏ తృతీయ సంవత్సరం పూర్తి చేసింది. ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అర్థశాస్త్ర విభాగంలో రాష్ట్రస్థాయిలో 66వ ర్యాంకు సాధించింది. అదేవిధంగా ఇటీవల ప్రకటించిన కళాశాల ఫలితాల్లో 8.32 స్కోర్‌తో బీఏ గ్రూప్‌లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా కళాశాలలో బుధవారం పుల్లమ్మను సన్మానించారు. అర్థశాస్త్ర విభాగం నుంచి పుల్లమ్మకు ప్రోత్సాహక నగదు బహుమతి అందజేశారు. విద్యార్థినిని అభినందించిన వారిలో కళాశాల ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి, వైస్ ప్రిన్సిపల్ రవి, అర్థశాస్త్ర అధ్యాపకురాలు అరుణ, తెలుగు అధ్యాపకురాలు శీలం ఇందిర, సుజాత, వీరన్న, అఫ్రోజ్, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.